31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 23 సెప్టెంబర్ 2025 పేజీలు : 8

## క్రీడలతో పోటీ భావన పెరుగుతుంది

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 22 : క్రీడలతో పోటీ భావన పెరుగుతుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జాతీయ క్రీడాదినోత్సవం పురస్కరించుకొని శనివారం జగిత్యాల మినీ స్టేడియంలో జిల్లా క్రీడలు,యువజన శాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన క్రీడ పోటీల్లో క్రికెట్, బ్యాట్మెంటన్ పోటీల్లో విజేతలుగా నిలిచిన పోలీస్ టీం సిబ్బంది సోమ వారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్రికెట్‌లో మొదటి బహు మతి సాధించిన టీం కెప్టెన్ వినోద్ రెడ్డి, జట్టు సభ్యులను, బ్యాట్మెంటన్ పోటీలో విజేతగా నిలిచిన కానిస్టేబుల్ రాజేందరు



2లో

### బతుకమ్మ విశిష్టతను చాటి చెప్పిన

## అల్ఫోర్స్ బతుకమ్మ మహోత్సవ్

చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 22 : బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి గొప్ప నిదర్శనమని మరియు పండుగ ద్వారా సమాజంలో సుఖసంతోషాలతో పాటు మహిళలకు సౌభాగ్యం సిద్ధిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి సతీమణి డాక్టర్ వి.వనజా నరేందర్ రెడ్డితో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ మైదానంలో వైభవంగా నిర్వహించినటువంటి “అల్ఫోర్స్ బతుకమ్మ మహోత్సవ్” వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు.ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో అందంగా ఏర్పాటు చేసినటువంటి నవదుర్గ విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి బతుకమ్మకు పూజ చేసి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ వైభవాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అని తెలుసుకోవడం ద్వారా తెలంగాణలో నెలకొన్నటువంటి పరిస్థితులను చక్కగా అర్థం చేసుకుంటారని వారు చెప్పారు. బతుకమ్మ పండుగ ద్వారా ప్రకృతిని ఆరాధిస్తామని మరియు ప్రకృతిలో నెలకొన్నటువంటి పలు రుగ్మతలను తొలగించడానికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని & కృషి చేయాలని వారు సూచించారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చడమే కాకుండా వారి యొక్క విషయాలను బతుకమ్మల ద్వారా దుర్గాదేవికి విన్నవించడం జరుగుతుందని వారు చెప్పారు.చిన్నా పెద్ద తేడా లేకుండా మహిళలందరూ ఉత్సాహంగా కోలాహలం నడుమ బతుకమ్మ వేడుకలను చాలా ఘనంగా జరుపుకోవడం చివరి రోజున సద్దుల బతుకమ్మ పేరుతో సామూహికంగా నిర్వహించడం ద్వారా సమాజంలో కళా వైభవం కనబడు తుందని వారు చెప్పారు.తెలంగాణ



2లో

### బాధితుల సమస్యలకు

## తక్షణ పరిష్కారానికి చర్యలు

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 22 : బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 8 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

### ముత్యంపేట్ చక్కర ఫ్యాక్టరీ

## పున: ప్రారంభించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

◆మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

◆బ్యాంకులలో ఉన్న బకాయిలు చెల్లింపుకు 172 కోట్ల నిధులు మంజూరు చేయడమే ముఖ్యమంత్రి చిత్తశుద్ధి



చురుకలు ప్రతినిధి,మెట్ పల్లి, సెప్టెంబర్ 22 : రైతాంగం చక్కర కర్మాగారం పున: ప్రారంభం,పసుపు బోర్డ్ ప్రారంభం రైతులకు సెంటిమెంట్గా మారాయి.వరికి ప్రత్యా మ్నాయంగా దాదాపు 3 దశాబ్దాలుగా రైతులు ఆరుతడి పంటలు మొక్కజొన్న, చెరుకు ఉత్పత్తిపై ఆధారపడ్డారు.సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో చక్కర కర్మాగారంలో 51శాతం వాటా విక్రయించి, ప్రైవేటీకరణ చేశారు. ఉద్యమ సమయంలో ప్రైవేట్ యాజమాన్యంలో ఉన్న చక్కర కర్మా గారం తెలంగాణ ప్రభుత్వ పరంగా నిర్వహించాలనే ఉద్యమించారు. ప్రభుత్వపరంగా చక్కర కర్మాగారం నిర్వహించాలని రత్నాకర్రావు సబ్ కమిటీ నివేదిక అందజేసింది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చక్కర కర్మా గారం ప్రభుత్వ పరంగా నిర్వహించాల్సి ఉండగా, పూర్తిగా మూసివేశారు. రైతులు ప్రత్యామ్నాయ పంటగా మొక్కజొన్న సాగుకు మళ్లారు.పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి చక్కర కర్మాగారం సందర్శిం చి, పున: ప్రారంభిస్తామని

2లో

## గ్రామాల్లో అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

◆రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 22 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిధులు మంజూరు చేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. సోమవారం ధర్మపురి మండలంలోని నాగరం గ్రామంలో రూ.54 లక్షల వ్యయంతో నిర్మించిన డ్రైనేజ్, సిసి రోడ్లను మంత్రి అధికారులతో, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ నాగరం గ్రామంలో నూతనంగా నిర్మించిన డ్రైనేజ్, సీసీ రోడ్లను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పలు ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ, అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ వంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. అలాగే గ్రామానికి సంబంధించిన కొన్ని సమస్యలు, కులసంఘాల భవనాల నిర్మాణం వంటి అంశాలు తన దృష్టికి వచ్చినందున వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని



2లో

## ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో సదరం శిభిరము

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 22 :** రాజన్నసిరిసిల్ల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఈనెల 23వ తేదీ నుండి 26 వ తేదీ వరకు సదరం శిభిరములు నిర్వహిస్తున్నారు.సంబందిత వైద్యులు సూచించిన తేదిల ప్రకారం ఆయా విభాగాలు అనగా వినికిడి, అర్థో, మానసిక కంటిచూపు,వైకల్యాలకు సంబంధించి ఈ దిగువన తెలిపిన తేదిలలో క్యాంపులు జరుపుటకు తెలియ జేశారు.ఈ విషయాన్ని మండల అభివృద్ధి అధికారులకు,సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లకు తెలియపరచి వారికి సమాచారం ఇచ్చారు.

23.09.2025 (మంగళవారం )కంటిచూపు -20

24.09.2025 (బుధవారం ) వినికిడి- 24

25.09.2025 (గురువారం) ఆర్తో 43

26.09.2025 (శుక్రవారం ) మానసిక - 15 పైన తెలిపిన తేదిలలో సదరం శిభిరంకు హాజరగు దివ్యాంగులు సంబందిత మెడికల్ డాక్యుమెంట్లు, ఎక్స్ -రే మరియు UDID అప్లికేషన్ ఫామ్, ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఫోన్ నెంబర్ తమ వెంట తీసుకుని ఉదయం 09.30 గంటలకు సదరం శిభిరంకు హాజరు కాగలరని తెలిపారు.సదరం క్యాంప్‌కు హాజరగు దివ్యాంగుల పేర్లు వివరాలు పంచాయతీ కార్యాదర్శి / మున్సిపాలిటీలో బిల్లు కలెక్టర్ కు పంపడం జరిగింది.

## ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 22 :** కమాన్‌పూర్ స్థానిక మండల కేంద్రంలో గల ఆపిల్ కిడ్స్ పాఠశాలలో బతుకమ్మ పండుగను పాఠశాలల్లో జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళా అమరులు అధిక సంఖ్యలో బతుకమ్మలను నేర్చుకొని పాఠశాలకు విచ్చేసి సాంప్రదాయబద్ధంగా కోలాటలతో వారి యొక్క చిన్నారులతో కోలాహాముగా ఈ వేడుకలను జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో దాదాపుగా 100 మంది పాల్గొన్నారు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలవని పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకటరెడ్డి తెలియపరిచారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజమణి మరియు ఉపాధ్యాయ బృందం భూలక్ష్మి గౌతమి ప్రియాంక నాగరాణి రాణి గీత పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన దుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 22 :** పెద్దపల్లి జిల్లాలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతి గ్రామంలో దుర్గామాతను సోమవారం ప్రతిష్టింపజేశారు. తొమ్మిది రోజులపాటు అమ్మవార్ల వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించి అన్నదాన కార్యక్రమాలను చేయడం జరుగుతుంది. కమాన్ పూర్ మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ యూత్, సుభాష్ యూత్, తోట వీరయ్య ఎక్స్ రోడ్ వద్ద, తోపాటు మండల కేంద్రంలోని ప్రముఖ పురాతన దేవాలయం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో అలాగే గుండారం , పేరా పల్లి రొంపిగుంట, జూలపల్లి శ్రీనగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో వేదమంత్రాలు మధ్య ప్రతిష్ట చేశారు. ఉదయం మహిళలు భారీ ఎత్తున హాజరై పూజలు నిర్వహించారు. అక్టోబర్ 4న ఆయా దుర్గామాతలను గ్రామాల్లో ఊరేగించి నిమజ్జనం చేయనున్నారు.

# ముత్యంపేట్ చక్కర ఫ్యాక్టరీ పున: ప్రారంభించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...** హామీ ఇచ్చి, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చక్కర కర్మాగారం ఏర్పాటు చేస్తామని గవర్నర్ ప్రసంగంలో సైతం పేర్కొని, ఆ దిశగా చర్యలు చేపట్టారు. శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో పునఃప్రారంభంపై విధివిధానాలపై కమిటీ వేశారు. కమిటీలో నేను కూడా సభ్యుడిగా చక్కర కర్మాగారం సందర్శించి, పరిశీలించినం.ప్రైవేట్ యాజమాన్యం ఆధ్వర్యంలో చక్కర కర్మాగాల ఆస్తులు బ్యాంకుల్లో తనఖా పెట్టి అప్పులు తీసుకువచ్చారు.శ్రీధర్ బాబు కమిటీ సిఫార్సుల మేరకు చక్కర కర్మాగారం పున: ప్రారంభించాలనే ఆలోచనకు కార్యరూపం దాల్చేందుకు బ్యాంకుల్లో తనఖా పడిన ఆస్తులు స్వాధీనం చేసుకునేందుకు బ్యాంకులకు సింగిల్ సెటిల్మెంట్ కింద రూ.172 కోట్లు చెల్లింపు చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం.మారిన కాలానికి అనుగుణంగా బోధన ప్రాంతంలో రైతులు పామాయిల్ సాగుపై ఆసక్తి చూపుతున్నారు. జగిత్యాల జిల్లాలో ప్రస్తుతం కూడాగాయత్రి చక్కర కర్మాగారంపై ఆధాపడి కూడా దాదాపు 1500 హెక్టార్లలో చక్కర సాగు చేస్తున్నారు. చక్కర సాగులో ఒక్కసారి పెట్టుబడితోమూడేళ్లు దిగుబడి వస్తుంది. చక్కర సాగు హార్వేస్టింగ్లో ప్రభుత్వం తోడ్పాటు అందించినట్లయితే రైతులకు ప్రోత్సాహకంగా ఉంటుంది.చక్కర కర్మాగారం పునః ప్రారంభం కావాలంటే పదివేల ఎకరాల్లో చక్కర సాగు చేయాల్సి ఉంటుంది.ఫ్యాక్టరీ ప్రారంభిస్తామనే విశ్వాసం రైతుల్లో కల్పిస్తే, చక్కర సాగు చేసే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఏ మేరకు రైతుకు తోడ్పడుతుంది.నూతన ఫ్యాక్టరీలకు విద్యుత్, నీరు, జీఎస్టీ రాయితీలు అందిస్తుంది అనేది ప్రధానం. కేంద్ర ప్రభుత్వం సైతం వ్యవసాయ పనిముట్లపై జీఎస్టీ సైతం సరళీకృతం చేసింది.జగిత్యాల ప్రాంత రైతుల అభిప్రాయాలు, మనోభావాలు తెలుసుకునేందుకు.. పరిశ్రమల శాఖ కార్యదర్శి తోపాటు వ్యవసాయ శాఖ కమిషనర్ రైతుల అభిప్రాయాలను సేకరించేందుకు ఈ నెల 26న వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నాం. రైతాంగం రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి.పసుపు బోర్డు ఏర్పాటు పట్ల రైతులు రాజకీయాలకు అతీతంగా ఆలోచించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తన క్యాంపు కార్యాలయాన్ని పసుపు బోర్డు కార్యాలయానికి అందజేశారు. నాణ్యమైన విత్తనం పొందినప్పుడు మరింత దిగుబడి పెరిగే అవకాశం ఉంది.గతంలో 20వేల ఎకరాల్లో చక్కర సాగు చేపట్టారు. ప్రస్తుతం కర్మాగారం పున: ప్రారంభించేందుకు కనీసం పదివేల ఎకరాల సాగుకు చేపట్టాల్సిన అవసరం ఉంది.వరికి ప్రత్యామ్నయంగా మొక్కజొన్న సాగుకు క్వింటాల్కు మద్దతు ధర రూ.2400 అందిస్తున్నాం. గతంలో మార్కెఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినం. ఈ ఏడాది కూడా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు అక్టోబర్ 6 నుండి ప్రారంభించాలని, సన్న రకాలకు ప్రభుత్వం బోనస్ ప్రకటించడంతో రైతులు అధికంగా సన్నరకాలు సాగు చేపట్టిన నేపథ్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సైతంప్రారంభించాలని కోరారు. చక్కర కర్మాగారం పున: ప్రారంభించేందుకు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. చక్కర కర్మాగారం పునః ప్రారంభం జగిత్యాల జిల్లాకు ఒక వరం లాంటిది అని మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి అన్నారు. ఈ మీడియా సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, సత్యనారాయణ,కిషాన్ సెల్ అధ్యక్షులు జలపతి రెడ్డి,మాజీ ZPTC లు ఆకుల లింగారెడ్డి,కొమతము రాజం,మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి,వెంకట్ రెడ్డి ,పట్టణ కార్యదర్శి రాంప్రసాద్, సంతోష్ రెడ్డి,ముఖిము,గాజా రాజారెడ్డి,రాజేష్,జీవన్ ,షేక్ మహ్మద్,మహేందర్,జాకీర్,జగన్ రావు తదితరులు పాల్గొన్నారు

## సైబర్ వారియర్స్‌తో సమావేశం నిర్వహించిన సిపి



**-సైబర్ వారియర్స్ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి : రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 22 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఈరోజురామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలోని పోలీస్ స్టేషన్లో సైబర్ వారియర్స్ తో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ సైబర్ వారియర్స్ సిబ్బందితో సమావేశం నిర్వహించడం జరిగింది.TGCSB హైదరాబాద్ వారు పంపించిన టీ షర్ట్ లను సైబర్ వారియర్స్‌కి అందజేశారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... సైబర్ వారియర్స్ గా పని చేస్తున్నటువంటి వారి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న క్రమంలో ప్రజలకు సైబర్ క్రైమ్ సెక్యూరిటీ పై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని మీమీ పోలీస్ స్టేషన్ ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో అవగాహన కల్పించాలి చైతన్య పరచాలని సూచించారు.సైబర్ వారియర్స్ కి అప్పగించిన బాధ్యత ని సక్రమంగా నిర్వహిస్తూ విధులలో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా ఇన్వెస్టిగేషన్ నిర్వహించి సైబర్ బాధితులకి న్యాయం చేసే విధంగా కృషి చేయాలనీ సీపీ సూచించారు. రామగుండము కమిషనరేట్ పరిధి లో ఇటీవల తేదీ:-13-09-2025 రోజున నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా మొత్తం 134 సైబర్ కేసులలో 41,81,824/- రూపాయలు బాధితులకు డబ్బులు వారి సంబంధిత అకౌంట్ లకు రిఫండ్ కావడం జరిగింది. లోక్ అదాలత్ సంబంధించి అధిక కేసులు రిఫండ్ అయ్యేలా కృషి చేసిన ఉత్తమ ప్రతిభ కనబర్చిన నలుగురు సైబర్ వారియర్ పోలీస్ కానిస్టేబుల్ లకు ప్రశంసా పత్రాలను ఇవ్వడం జరిగింది.ఈ సమావేశం లో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీనివాస్ సీసీఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, సీసీ హరీష్, సైబర్ వారియర్స్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది హాజరు అయ్యారు.

## బతుకమ్మ విశిష్టతను చాటి చెప్పిన అల్ఫోర్స్ బతుకమ్మ మహోత్సవ్

**మొదటి పేజీ తరువాయి...**రాష్ట్రానికి గొప్ప వైభవాన్ని తెచ్చిపెట్టే పండుగ బతుకమ్మ అని ఈ పండుగ మన దేశంలోనే కాకుండా విదేశాల్లో సైతం చాలా ఉత్సాహంతో జరుపుకుంటారని వారు తెలిపారు. బతుకమ్మ వైభవాన్ని చాటి చెప్పేందుకు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఆకాశమే హద్దుగా వేడుకలను నిర్వహించుకోవడం హర్షించదగ్గ విషయమని వారు చెప్పారు.వేడుకుల సందర్భం గా ప్రదర్శించినటువంటి పలు నృత్యాలు, కోలాటలు, పాటలు ప్రత్యేక ఆకర్షణగా ఉండడమే కాకుండా బతుకమ్మ వైభవాన్ని చాటి చెప్పాయి. కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, శ్రేయోభిలాషులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడలతో పోటీ భావన పెరుగుతుంది

**మొదటి పేజీ తరువాయి...**ఎస్సీ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు మన శారీరక ఆరోగ్యానికి బలాన్ని అందించడమే కాకుండా, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. క్రీడలతో మనలో పోటీ భావన పెరుగుతుందని, సవాచరులను ప్రోత్సహించే స్ఫూర్తి కూడా వస్తుందన్నారు. క్రీడల్లో ప్రతిభ చూపిన సిబ్బంది భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయస్థాయిలోనూ రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు వినోద్ రెడ్డి, దినేష్, సుమన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ



**మొదటి పేజీ తరువాయి...**హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు చిలుముల లావణ్య లక్ష్మణ్,తహశీల్దార్ ఎరుకొండ శ్రీనివాస్, అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సంగా నర్సింహులు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేశ్,గడ్డం భాస్కర్ రెడ్డి,సింహారాజు ప్రసాద్, రాందేని మోగిలి, నాయకులు, బొల్లారపు పోచయ్య, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### -బాలత్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి,బర్దిపుర్,ములరాంపుర్, గోదుర్, తిమ్మపుర్,ఇబ్రహింపట్నం, డబ్బ,యామపుర్, ఎర్దండి,ఫకిర్ కోండాపుర్,వర్షకోండ,అమ్మకపెట్, కోమటి కొండాపూర్, కేశాపూర్ ,కోజన్ కొత్తూరు గ్రామలలో సోమవారం దుర్గాదేవి శరన్నవరాత్రి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైయ్యాయి. ఈసందర్భంగా ఉత్సవకమిటీ సభ్యులు, భవాని దీక్ష భక్తులు అమ్మవారిని గ్రామలలో ఎదుర్కొంటూ దేవి ఆగమన యాత్ర నిర్వహించారు. ప్రత్యేకంగా అమ్మవారి కోసం ఏర్పాటుచేసిన మండపాలలో కొలువు తీసిన అనంతరం.పలువురు భవాని దీక్షలను స్వీకరించారు.అనతరం అర్చకుల వేదమంత్రోచ్ఛరణమధ్య అమ్మవారి స్థాపిత,కలిశా నవగ్రహ,అమ్మవారికి పంచామృత అభిషేకాలు అష్టోత్తర పూజలను నిర్వహించారు.తదితర పూజలను నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగింది.మొదటిరోజు అమ్మవారు బాలత్రిపుర సుందరిగా భక్తులకు దర్షనం ఇచ్చారు.ఈ కార్య క్రమంలో అయాగ్రామల ప్రజా ప్రతినిధులు,ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి,మండలం రేగుంట , సెప్టెంబర్ 22 :** స్వచ్ఛోత్సవ్ స్వచ్ఛత హీసేవ 2025 సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు కార్యక్రమంలో భాగంగా రేగుంటలో ఉన్నటువంటి నర్సరీలో పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పరిశీలించారు కమిషనర్ మాట్లాడుతూ రేగుంట లో ఉన్నటువంటి నర్సరీలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగిందని వర్షాలకు విపరీతంగా గడ్డి పెరిగిపోయినందున ఆ గడ్డిని తీయించడం జరుగుతుందని మరియు వన మహోత్సవ సిబ్బందిచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా పరిసరాలను శుభ్రం చేసుకోవాలని మా వీధులు చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటామని పక్క వారికి కూడా తెలియజేస్తానని నా దేశ పరిశుభ్రత మా వంతు సహాయంగా దేశంలో ముందుకు తీసుకెళ్తూ సహాయపడతారని తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని చెత్తను మురికి కాలువల్లోగాని రోడ్లపై గాని వేయ కుండా మున్సిపల్ ఆటోలకు అందివ్వాలని కోరినారు.మన ఊరిని పరిశుభ్రంగా ఉంచాలని ఇందుకు ప్రజలు సహకరించాలని కమిషనర్ తెలిపినారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్‌కుమార్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు జూనియర్ అసిస్టెంట్ విజయ్ ముజీబ్ వనమహోత్సవ సిబ్బందిపారిశుద్ధ్యసిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్లలో ఉర్దూ పాఠశాల అభివృద్ధికి రూ.49 లక్షల నిధులు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్,22 :** కోరుట్ల పట్టణంలోని 17వ వార్డులో ఉన్న ఉర్దూ పాఠశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.49 లక్షల నిధులు మంజూరు చేసింది. ఈ నిధులను వార్డు మాజీ కౌన్సిలర్ సోగ్రబి, కాంగ్రెస్ మైనారిటీ సెల్ రాష్ట్ర జర్నల్ సెక్రటరీ మొహమ్మద్ అక్బర్ కృషితో సాధించారు.ఈ నిధుల ద్వారా పాఠశాలలో లైబ్రరీ,ఇన్ఫ్రాస్ట్రక్చర్ వంటి సదుపాయాలు కల్పించబడనున్నాయి విద్యార్థుల భవిష్యత్ మెరుగుపడటానికి ఇవి దోహదం చేస్తాయని సోగ్రబి, అక్బర్ తెలిపారు.ఈ కృషికి జువ్వాడి నర్సింగరావు,జువ్వాడి కృష్ణరావు, తిరుమల గంగాధర్ సహకారం అందించారని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు, సోగ్రబి -అక్బర్‌లను శాలువా కప్పి సన్మానించారు."ఏ పార్టీకి చెందిన వారైనా సరే విద్యాభివృద్ధికి కృషి చేస్తే అభినందనీయమే.ఈ నిధులు నిజమైన ప్రయోజనానికి వినియోగం కావాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అహ్మద్ అబ్దుల్ ఖయ్యూం,మీన మస్జిద్ సదర్ అబ్దుల్ బారి,స్థానిక ప్రముఖులు అల్లు, అబ్బూశాన్,తాబ్రాస్,సల్మాన్, అలీం, షాహిద్,అంజాద్,ఇస్మాయిల్, అసిఫ్, ఇమ్రాన్,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారుల సంక్షేమానికి లోక్ కళ్యాణ్ మేళా

### -రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్



**చురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్ 22 :** చిన్న వ్యాపారుల సంక్షేమానికి లోక్ కళ్యాణ్ మేళా పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ అన్నారు.సోమవారం మెప్మా కార్యాలయంలో అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పీఎం స్వానిధి పథకం కింద చిన్న చిన్న వ్యాపారులు,వీధి వ్యాపారులకు మరింత ప్రోత్సాహం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.లోక్ కళ్యాణ మేళా ఉత్సవాలు ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు జరపాలని కేంద్ర ఆదేశాల నేపథ్యంలో రాయికల్ మున్సిపల్ పరిధిలో ఈ పథకంపై మెప్మా ఆర్పీలు చిరు వ్యాపారులకు,వీధి వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గతంలో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు 10 వేల రూపాయల రుణాన్ని పొందగా,ఇప్పుడు ఆ మొత్తం 15 వేల రూపాయలకు పెంచారని, రుణం తీసుకుని చెల్లింపులు సక్రమంగా చేసినవారికి మరింత సాయం అందిస్తూ 25 వేల రూపాయల రుణం పొందే అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయానికి సింహ వాహనం అందజేత



**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో అతి పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విజయదశమి బ్రహ్మోత్సవాలకు స్వామి వారి సేవ ఊరేగింపుకు ఉపయోగించే వాహనాల్లో భాగంగా ఒకటైన సింహ వాహనాన్ని మాజీ దేవాలయ కమిటీ అధ్యక్షుడు పట్నం నర్సయ్య కుమారుడు పట్నం నరేష్ - అనుజా దంపతులు సోమవారం సింహవాహాన్ని వెంకటేశ్వర స్వామి ఆలయానికి అందజేశారు.అర్చకులు మంత్ర రాజం శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ కమిటీ అధ్యక్షుడు పట్నం నర్సయ్య,మాలెపు రమేష్,కారం ఇద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌ను పరామర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,సెప్టెంబర్ 22 :** వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సొంత సోదరుడు కూన గంగాధర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను సోమవారం రోజు వారి నివాసంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కిసాన్ సేల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా.. టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,మాజీ ఎంపిటిసి సిగారపు అశోక్,శంకర్, కోరే రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## మధ్యవర్తిత్వం ఒక మంచి ఆలోచన



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , సెప్టెంబర్ 22 :** కోర్టుల్లో మధ్యవర్తిత్వ కేంద్రాలు ఏర్పాటు చేయడం ఒక మంచి ఆలోచన అని మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ రానవేణి సుజాత అన్నారు. స్థానిక మెట్ పల్లి కోర్టులో ఏర్పాటు కానున్న మీడియాషన్ సెంటర్ కోసం ఇటీవల శిక్షణ పూర్తిచేసుకున్న న్యాయవాదులు ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, తునికి వేణు గోపాల్, పసునూరి శ్రీనివాస్ లకు ఈ సందర్భంగా వారు శాలువా కప్పి సన్మానం చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ, రోజు రోజుకి కోర్టుల్లో పెరుగుతున్న పెండింగ్ కేసుల్ని పరిష్కరించడానికి మధ్యవర్తిత్వ కేంద్రాలు సత్ఫలితాలు ఇస్తాయని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో నాయకులు డా. ఆర్. సత్యనారాయణ, అంగడి పురుషోత్తం ఉన్నారు.

# 10 ఎకరాల్లో స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలి

## -మంత్రి వాకిటి శ్రీహరికి ఎమ్మెల్యే డా.సంజయ్ వినతి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 22 :** రాష్ట్ర క్రీడలు, పశు సంవర్ధకశాఖ మంత్రి వాకిటి శ్రీహరిని హైద్రాబాద్లోని ఆయన కార్యాలయంలో కలిసి చల్ గల్ లో 10 ఎకరాలలో స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరితో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో వివేకానంద మినీ స్టేడియంలో మధ్యలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయటం వల్ల మైదానం చిన్నగా సూకిందని, జిల్లా స్థాయి క్రీడల సమయంలో ఇబ్బందిగా ఉందని, జగిత్యాల జిల్లాకు ఒక మైదానం ఏర్పాటు ఆవశ్యకంగా ఉందని, జగిత్యాల-నిజామాబాద్ జాతీయ రహదారిలో చల్లల్ వాలంతరి క్షేత్రంలో స్థలం ఉందని, ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్ కూడా మంజూరు అయిందని,10 ఎకరాల్లో మినీ స్టేడియం నిర్మించాలని, జగిత్యాల, రాయికల్, కోరుట్ల, కథలాపూర్, ధర్మపురి ప్రాంతాల ప్రజలకు ఉపయోగంగా ఉంటుందన్నారు. జిల్లా స్థాయి క్రీడల సమయంలో జిల్లా కేంద్రానికి దగ్గరగా ఉండడం వల్ల రవాణా సౌకర్యం కూడా ఉందని, వాలంతరి కి చైర్మెన్ గా ముఖ్యమంత్రి ఉండగా, వారి సలహాదారు వేం నరేందర్ రెడ్డికి గతంలోనే 10 ఎకరాలలో స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని మంత్రి శ్రీహరికి తెలుపగా సానుకూలంగా స్పందించిన మంత్రి స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు సానుకూలంగా స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తెలిపారు.

# మాజీ డిఎస్పి నళినికి ఉద్యోగ విరమణ ప్రయోజనాలు అందించాలి

## -ప్రభుత్వం తరుపున ఉచిత వైద్యం అందించాలి
## -సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 22 :** తెలంగాణ ఉద్యమంలో భాగంగా తన డిఎస్పీ ఉద్యోగానికి రాజీనామా చేసిన నళినికి ఉద్యోగ విరమణ అనంతరం కల్పించే ప్రయోజనాలు అందించాలని, అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెకు ప్రభుత్వం తరుపున ఉచిత వైద్యం అందించాలని కోరుతూ మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి సోమవారం లేఖ రాశాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత ఉద్యోగులు, నిరుద్యోగులు ఉద్యోగ నియామకాల్లో వివక్షకు గురవుతున్నారని, తమ ఉద్యోగాలు తమకే కావాలని, తెలంగాణ రాష్ట్ర సాధనతో నీళ్లు, నిధులు, నియామకాల్లో తనుకు న్యాయమైన వాటా దక్కుతుందని, స్వరాష్ట్ర సాధనకు ఊరూ, వాడా, పల్లెలు కదిలాయని, తెలంగాణ మలిదశ ఉద్యమానికి తనవంతుగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన నళిని గ్రూప్ 1 కేటగిరిలో డిఎస్పీ తన ఉద్యోగానికి రాజీనామా చేసి రాష్ట్ర సాధనకు ఉద్యమించారని, ఉద్యమ కాలంలో కోల్పోయిన వారిని తిరిగి ఉద్యోగంలో తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ గత ప్రభుత్వం ఆదిశగా చర్యలు తీసుకోలేదని, కనీసం ఉద్యోగ విరమణ అనంతరం కల్పించే ప్రయోజనాలు సైతం చెల్లించేందుకు చొరవ చూపలేదన్నారు. గత కొంతకాలంగా నళిని తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని, మెరుగైన వైద్య సేవల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడం బాధాకరమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించాలని, నళినికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించేలా సంబంధిత శాఖకు ఆదేశాలు జారీ చేయాలని, నళినికి ప్రభుత్వం అండగా నిలువాలని, కార్పోరేట్ స్థాయిలో ఉచితంగా వైద్యం అందించాలని సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి కోరారు.

## కౌన్సెలింగ్ అధికారి
# మృతికి టాస్కా సంతాపం



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 22 :** మెట్ పల్లి డివిజన్ సీనియర్ సిటీజేన్స్ కేసుల పరిష్కారానికి ప్రభుత్వం నియమించిన కౌన్సిలింగ్ అధికారి వెల్ముల ప్రభాకర్ రావు ఈ నెల 20 న ఆకస్మిక మృతి చెందడం పట్ల తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంతాప సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ప్రభాకర్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం సంఘ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ మెట్ పల్లి డివిజన్ కోశాధికారిగా , కౌన్సెలింగ్ అధికారిగా నిరాదరణకు గురవుతున్న పలువురు వయో వృద్ధుల కేసుల పరిష్కారానికి కృషి చేశారని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.హన్మంత్ రెడ్డి,ఎం.డి. యాకూబ్, కోశాధికారి వెల్ముల ప్రకాశ్ రావు, సీనియర్ సిటీజేన్స్ మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు పొజ్జల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకర్, ఉపాధ్యక్షులు స్వామి, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్



## బహుమతులు అందజేసిన కో ఆర్డినేటర్ భూమేష్

**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 22 :**

మై భారత్ బుగ్గారం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ బుగ్గారం లో జరుగగా సోమవారం ముగింపుకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగిత్యాల జిల్లా చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ భూమేష్ విచ్చేసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి విజేతలకు బహుమతులు అందజేశారు. క్రీడా పోటీల్లో వాలీబాల్ విభాగంలో బుగ్గారం జట్టు ప్రథమ స్థానంలో, వెలుగొండ ద్వితీయ స్థానంలో , కబడ్డీ విభాగంలో రామయ్యపల్లి ప్రధాన స్థానంలో, బుగ్గారం ద్వితీయ స్థానంలో నిలిచాయి. బ్యాడ్మింటన్ లో రాహుల్ , నాగరాజు, పరుగు పందెంలో లక్ష్మణ్, వివేక్, షాట్ పుట్ లో ప్రేమ్ కుమార్, అరవింద్ విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మైభారత్ జగిత్యాల జిల్లా వాలంటరీ మారం గణేష్, ఆర్గనైజర్స్ సుంకం ప్రశాంత్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి తోటి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా ప్రసన్న



**చురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్ 22 :** ఆదివాసి తోటి సంక్షేమ సేవా సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా రాయికల్ పట్టణానికి చెందిన కురిసెంగ ప్రసన్న కుమార్ ను నియమించినట్లు ఆదివాసి తోటి సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర కన్వీనర్ ఆత్రం కమల్ మనోహర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా తోటి కుల హక్కుల కోసం చేస్తున్న ఉద్యమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆయనను అధ్యక్షుడిగా ప్రకటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఆదివాసులలోనే మొదటి తరంగా ఉన్న పి.టి.జి ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని జగిత్యాల జిల్లాకు ఐటిడిఏ అనుసంధానం చేయటంతో పాటు అడ్డదారిన కుల ధ్రువీకరణ పత్రాలు పొందుతున్న వారిపై చర్యలు తీసుకుంటూ మౌలిక వసతులతో పాటు గృహ ఆదాయ సౌకర్యాలు కల్పన కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు ప్రసన్నకుమార్‌ను రాయికల్ మండల ప్రజా ప్రతినిధులు,నాయకులు అభినందించారు.

# జిఎస్టి తొలగింపుతో సంబరాలు



**చురకలు విలేకరి,ధర్మపురి,సెప్టెంబర్ 22 :** ఎల్ఐసి పాలసీల ప్రీమియంపై కేంద్ర ప్రభుత్వం జిఎస్టి తొలగించడంతో ధర్మపురి ఎల్ఐసి కార్యాలయంలో మంగళవారం లియాఫీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఎల్ఐసి మేనేజర్ శుభకర్ రావ్ కేక్ కట్ చేసి ఏజెంట్లకు, పాలసీదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలసీల ప్రీమియంపై జీఎస్టీ రద్దు అవడంతో ప్రీమియం తగ్గిందని, దీంతో పాలసీదారులకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఏజెంట్లు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో సంగనభట్ల నరసయ్య, వికాసాధికారులు శ్రీకర్ ,మల్లేశం, ఎల్ఐసి ఏజెంట్లు భరతపు గుండయ్య, ఒడ్డేటి భూమన్న, వేముల భాస్కర్, రేణికుంట రమేష్, మాదాసు లచ్చన్న, దుర్గం రాజం, గోపాల్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా పడి 10 మందికి గాయాలు



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 22 :** జగిత్యాల రూరల్ మండలంలోని హనుమాజీపేట గ్రామంలో సోమవారం ఆటో బోల్తాపడి 10 మంది మహిళలు గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే జగిత్యాల ఆస్పత్రికి తరలించగా గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. జగిత్యాల పట్టణంలో దుర్గదేవి శోభయాత్రకు వస్తున్న క్రమంలో హనుమాజీపేట గ్రామంలోకి రాగానే ముందుగా వస్తున్న బైక్ను తప్పించబోయి ఆటో బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు.

# బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రాసెసింగ్ కార్యాలయం ప్రారంభం



**చురకలు ప్రతినిధి,వరంగల్ సెప్టెంబర్ 22 :** బ్యాంకు ఆఫ్ ఇండియా (BOI) ప్రాంతీయ రుణాల ప్రాసెసింగ్ కార్యాలయాన్ని వరంగల్ నగరంలోని గోపాలస్వామి గుడి ప్రాంతంలో సోమవారం ఘనంగా ప్రారంభించారు.బీఓఐ తెలంగాణ జోనల్ మేనేజర్ ముఖేష్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి బ్యాంకు ప్రాసెసింగ్ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాసెసింగ్ కార్యాలయం ద్వారా వ్యాపార,వ్యవసాయ, గృహ నిర్మాణ,వాహనాలు,విద్య తదితర రుణాలు త్వరితగతిన అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా తమ ఖాతాదారులకు, వినియోగదారులకు అందుబాటులో ఉండి సత్వర సేవలు అందించేందుకు ఈ బ్రాంచిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మినహా మిగతా తెలంగాణ జిల్లాలకు ఈ కార్యాలయం తన సేవలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఓఐఏఏ జనరల్ సెక్రటరీ గాలేటి నాగేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో బ్యాంక్ ఆఫ్ ఇండియా కి 120 సంవత్సరాల ఘన చరిత్ర ఉందని, ఖాతాదారుల సహకారంతో బ్యాంకు మరింత వృద్ధి చెందుతూ దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు చీఫ్ మేనేజర్ లు కే. మధుకర్ గౌడ్, కే. దీపక్, ఎస్-ఎస్ చౌహాన్, మేనేజర్ లు గోపిక్రిష్ణ, జీవన్, రాజేష్, ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బంది, కస్టమర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పునరుద్ధరణకు శ్రీకారం చుట్టిన బిజెపి నాయకులు

**-కాజీపేట ఆలయాన్ని శుభ్రపరచిన బిజెపి నాయకులు**

**-ఆలయ పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 22 :** అతి ప్రాచీనమైన ఆలయాలను పునరుద్ధరించే దిశగా భారతీయ జనతా పార్టీ నడుం బిగించింది.ఇందులో భాగంగా సోమవారం మంథని మండలం గుంజపడుగు గ్రామ శివారులో గల అతి ప్రాచీనమైన కాశీపేట దేవాలయాలను పునరుద్ధరించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.కేంద్ర,రాష్ట్ర శాఖ ఆలోచనలో భాగంగా బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు కాసిపేట గుడి ఆవరణలో సేవ పక్వాడ్ 2025 లో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు.మండల కన్వీనర్ చిదురాల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు కార్యకర్తలు పురాతన ఆలయం ఆవరణలోని పిచ్చి మొక్కలను చెత్తాచెదారాన్ని,అలాగే గుడిశిఖరం పై ముగిసిన మొక్కలను పూర్తిగా తొలగించారు.ఒకప్పుడు ఎంతో ప్రసిద్ధి గాంచిన ఈ కాజీపేట ఆలయం ప్రభుత్వ ఆదరణ కోల్పోవడంతో ఆలయంలోని శ్రీ సీతారామచంద్రుల విగ్రహాలను,ఆలయంలోని శివలింగాన్ని పెదిలించి గుప్త నిధుల కోసం కొందరు దుశ్చర్యకు పాల్పడ్డారు.ఈ ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్,మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి బూడిద రాజు, మండల కార్యదర్శి బూడిద విష్ణువర్ధన్, మండల కోశాధికారి గుమ్మడి శ్రీనివాస్, బూత్ అధ్యక్షుడు మణుగు కొమరయ్య, వీరబోయిన రవీందర్, చొటపల్లి నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన దుర్గా మాత



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 22 :** ఎల్లారెడ్డిపేట మండలంలో సోమవారం శ్రీ దుర్గా మాత కొలువుదీరింది.ఆమెను దేవతగా,విశ్వానికి తల్లిగా,శ్రేయస్సు, ప్రేమ, కరుణ బలానికి ప్రతీకగా భావిస్తారు.ఎల్లారెడ్డిపేట శ్రీ దుర్గా మాత యూత్ అసోసియేషన్ వారు 23 వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ దుర్గామాతను మార్కండేయ టెంపుల్ నుంచి సద్ది మద్దుల రెడ్డి సంఘం వరకు భక్తి శ్రద్ధలతో భారీ ఊరేగింపుగా ట్రాక్టర్ లో తీసుకువచ్చి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మంటపంలో ప్రతిష్ఠించారు.అదేవిధంగా దుర్గామాత ఉత్సాహ కమిటీ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వాహకులు శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం నుంచి అమ్మ వారిని ఊరేగింపుగా పశువుల సంత లోని రచ్చబండ వద్ద ప్రత్యేకంగా పూలతో విద్యుద్దీపాలతో ఏర్పాటు చేసిన మండపంలో ప్రతిష్ఠించారు.అదే విధంగా ఎల్లారెడ్డిపేట శ్రీ వేణుగోపాల స్వామి పురాతన ఆలయం ఎదుట ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపం లో శ్రీ దుర్గా మాతను ఆ ప్రాంత యువకులు శ్రీ దుర్గా మాత అమ్మవారిని ప్రతిష్ఠించారు. శ్రీ దుర్గా మాత రోజుకు ఒక రూపంలో భక్తులకు దర్శనం ఇస్తుంది, నిర్వాహకులు మహిళా భక్తులు తొమ్మిది రోజులు అమ్మవారి దీక్షను పొందారు, ప్రతి దినం భక్తిశ్రద్ధలతో ఉపవాసంలో ఉంటారు, అమ్మవారు నవరాత్రులు ఉదయకాలం సాయం కాలం రెండు పూటలు భక్తుల పూజలు అందుకుంటుంది.నిర్వాకులు అన్నదాన కార్యక్రమాలను కూడా నిర్వహిస్తారు. అమ్మవారిని కాంగ్రెస్ బిజెపి టి అమ్మవారిని కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు దర్శించుకున్నారు.

## మదర్ థెరిస్సా అవార్డు అందుకున్న

# హెల్పింగ్ హాండ్ సతీష్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 22 :** కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ మదర్ తెరిసా అవార్డును హైదరాబాదులోని రవీంద్ర భారతి లో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకొండ చందర్ తెలంగాణ భాషా సాంస్కృతిక సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. సతీష్ హెల్పింగ్ హాండ్ ద్వారా ఇప్పటివరకు సుమారు 50 పైచిలుకు మందికి హెల్పింగ్ హాండ్స్ ద్వారా సుమారు 60 లక్షలకు రూపాయలు బీదలకు మరియు అనారోగ్య ఎంతో బాధపడుతున్న వారికి నిరాశ్రయులకు అందజేశారు. ఇందులో ముఖ్యంగా గత శివరాత్రి కి 100 కుటుంబాలకు బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. కరోనా సమయంలో ఆపదలో వంద కుటుంబాలకు పైగా నీతి అవసరం జరిగింది. దీంతో వసుంధర విజ్ఞాన వికాస మండలి గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయనను ఎంపిక చేసి ప్రముఖుల కోరికంటి చందర్ ఏనుగు నరసింహారెడ్డి చేతుల మీదుగా మదర్ తెరిసా అవార్డును అందజేశారు. సందర్భంగా చదువు వెంకట్ రెడ్డి, నడిపల్లి సూరజ్ రావు, చొక్కా శ్రీనివాస్ గౌడ్, శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజావాణికి 120 దరఖాస్తుల రాక

**-స్వీకరించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 22 :** జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 120 దరఖాస్తులు వచ్చాయి. ప్రజల నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 28, డీఆర్డీఓకు 27, హౌసింగ్ శాఖకు 16, ఎస్డీసీకి 12, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా పంచాయతీ అధికారికి ఐదు చొప్పున, జిల్లా విద్యాధికారి, జిల్లా ఉపాధి కల్పన అధికారికి నాలుగు చొప్పున,ఎస్పీ ఆఫీస్‌కు 3,ఏడీ (ఎస్ఎల్ఆర్),జిల్లా పౌర సరఫరాల అధికారి,అటవీ శాఖ,సెస్‌కు రెండు చొప్పున,జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా రవాణా శాఖ అధికారి,సీపీఓ,డీఏఓ,జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, ఎల్డీఎం,జీఎం ఇండస్ట్రీస్, ఎంపీడీవో తంగళ్ళపల్లికి ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి,జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన ఎంగిలిపూల బతుకమ్మ పండుగ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 22 :** 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో..అంటూ ఆదివారం సాయంత్రం 'ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు' ఘనంగా ప్రారంభం అయ్యాయి, తొలిరోజు వేడుకల్లో భాగంగా తంగేడు, గునుగు, బంతి, పట్నం బంతి, పట్టుకుచ్చు, తామర పువ్వు, గుమ్మడి పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మహిళలు ఒకచోట చేరి 'ఒక్కేసి పువ్వేసి సందమామ ఒక్క జాములైయో సందమామ, 'చిత్తు చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ.. అందాల బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన' అంటూ బతుకమ్మ పాటలతో హోరెత్తించారు.వేడుకలకు పుర ప్రముఖులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.ఆయా గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ముగిసిన అనంతరం బతుకమ్మలను గిద్ద చెరువు జక్కుల చెరువులలో గ్రామానికి సమీపంలోని ఆయా చెరువులలో నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు వాయినాలను ఇచ్చి పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని బతుకమ్మ ఆటలను తిలకించారు.

# గ్రేవ్ కేసెస్ శిక్షలపై ఎస్పి సమీక్షా



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 22 :** మర్డర్ రేప్ వంటి గ్రేవ్ కేసెస్ లో శిక్షల గురించి సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వేములవాడ ఎస్పి శేషాద్రి రెడ్డి,అడిషనల్ ఎస్పీ చంద్రయ్య,అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల లక్ష్మీప్రసాద్ లు పాల్గొని చర్చించారు.

# ఘనంగా సాగిన పోషణ మాస ఉత్సవాలు

-అంగన్వాడీల నిర్వహణ పారదర్శకంగా సాగాలి
-ముఖ్యఅతిథిగా హాజరైన హుజురాబాద్ సిడిపిఓ సుగుణ



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 22 :** ఐసిడిఎస్ హుజురాబాద్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో వీణవంక సెక్టార్ పరిధిలోని అంగన్వాడి టీచర్లకు పోషణ మాసంలో సందర్భంగా పోషణ ఉత్సవాలపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ ప్రాజెక్ట్ సిడిపిఓ సుగుణ హాజరయ్యారు. పోషణ మాసం ఉత్సవాలలో భాగంగా అంగన్వాడీ టీచర్ల ఉద్దేశించి మాట్లాడారు. పోషణ మాసంలో పోషణ ఉత్సవాలను, ఈసీసీఈపై అవగాహన కార్యక్రమాలను అంగన్వాడి సెంటర్లలో ఘనంగా జరపాలన్నారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణ పారదర్శకంగా ఉండాలన్నారు. అందులో భాగంగా అంగన్వాడి టీచర్లు, ప్రీస్కూల్పిల్లలకు సృజనాత్మకత కలిగించే బొమ్మల తయారుచేసి ప్రదర్శన చేశారు. పోషకాలు కలిగిన ఆహార పదార్థాలను తయారుచేసి అంగన్వాడీ టీచర్లు అబ్బురపరిచారు. అనంతరం బతుకమ్మ సంబరాల్లో భాగంగా బతుకమ్మలను పేర్చి, సంతోష సంబరాలతో బతుకమ్మను ఆడారు. ఈ కార్యక్రమంలో హుజు రాబాద్ ప్రాజెక్ట్ సిడిపిఓ సుగుణతో పాటుగా, వీణవంక సెక్టర్ సూపర్వైజర్ రమాదేవి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ నాగరాజు, అంగన్వాడి టీచర్లు, ప్రీ స్కూల్ పిల్లలు, తల్లులు, ఆయమ్మలు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నంపల్లిలో వృద్ధురాలి మృతి

-పలువురు ప్రముఖుల సంతాపం
-అంతిమయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 22 :** సైదాపూర్ మండలం వెన్నంపల్లిలో ఒంటెల రాధమ్మ (90) వృద్ధురాలు వృద్ధాప్య సమస్యలతో ఆదివారం రాత్రి మృతి చెందింది. సోమవారం ఆమె అంత్యక్రియలు వెన్నంపల్లిలో కుటుంబ సభ్యుల అశ్రు నయనాల మధ్య జరిగాయి. రాధమ్మ మృత దేహాన్ని పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులర్పించి సంతాపం తెలిపారు. రాధమ్మ కుమారులైన విశ్రాంత ఉపాధ్యాయుడు ఒంటెల రమణారెడ్డి, కాంగ్రెస్ నేత ఒంటెల లింగారెడ్డి, బిఆర్ఎస్ నేత ఒంటెల రాజిరెడ్డిలను పలువురు పరామర్శించారు. సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నేత వరంగల్ మాజీ ఎంపీ, తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య రాధమ్మ అంత్యక్రియలకు హాజరై పాడె మోశారు. రాధమ్మ కుటుంబాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ గందే రాధిక శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, ప్రతాప తిరుమల్ రెడ్డి, సదానందం, ఐరెడ్డి భాస్కరరెడ్డి, వంగల హనుమంతు గౌడ్, పాత్రికేయులు కోరెం సుధాకర్ రెడ్డి, తిరునగరి ఆంజనేయస్వామి, మండల యాదగిరి, పరాంకుశం కిరణ్ కుమార్, కాంగ్రెస్ నేత జాలి కమలాకర్ రెడ్డి, బొద్దుల తిరుపతి, హసన్పర్తి విలేకరి రాజు, మాజీ సర్పంచ్ సారబుడ్ల రాజి రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు బిళ్ళ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బిడి రవీందర్ రెడ్డి తదితరులు బంధువులు, గ్రామస్తులు పరామర్శించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# గంజాయి విక్రేతల అరెస్టు



వివరాలు వెల్లడించిన జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 22 :** జగిత్యాల పట్టణంలో గంజాయి విక్రయించడానికి వస్తున్న ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్ తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల పట్టణ పోలీసులకు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు జగిత్యాల పట్టణంలో గంజాయి విక్రయించడానికి ఇద్దరు యువకులు ధర్మపురి రోడ్డు వైపు నుండి వస్తున్నారని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జగిత్యాల పట్టణఎస్ఐ సిహెచ్. రవి కిరణ్ ఎస్కెఎన్ఆర్ డిగ్రీ కళాశాల వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో పోలీసులను చూసి ఇద్దరు. యువకులు పారిపోవడానికి ప్రయత్నించారని, ఇద్దరు యువకులు నర్ర హరీష్, దమ్ము ఉదయ్ కిరణ్ లను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద నుండి 200 గ్రాముల గంజాయి లభ్యమైనట్లు సీఐ కరుణాకర్ తెలిపారు.

## మల్యాల విద్యార్థులకు బ్యూటీ అండ్ వెల్ నెస్ ఇంటర్న్షిప్పై శిక్షణ



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ సెప్టెంబర్ 22 :** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల మోడల్ పాఠశాలలో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం ప్రత్యేకమైన బ్యూటీ అండ్ వెల్నెస్ ఇంటర్న్షిప్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోచయ్య పేర్కొన్నారు. సోమవారం పెద్దపల్లి లోని అపూర్వ బ్యూటీ పార్లర్ లో శిక్షణ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా, ప్రాక్టికల్ ట్రైనింగ్ ద్వారా భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను సులభంగా పొందేలా చేయడమని పాఠశాల ప్రిన్సిపాల్ అనుముల పోచయ్య పేర్కొన్నారు. విద్యార్థులు ప్రాక్టికల్ శిక్షణ పొందడం ఎంతో అవసరమని ఈ ప్రోగ్రామ్ లో పిల్లలకు శిక్షణను అందిస్తున్న అపూర్వ బ్యూటీ పార్లర్ సునీత కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి ప్రోగ్రామ్ ద్వారా ఆత్మవిశ్వాసం పెరగడమే కాక, భవిష్యత్ లో ఉపయోగపడే విలువైన అనుభవం కూడా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ సంధ్య ప్రత్యేక పర్యవేక్షణ శిక్షణ జరుగుతుంది. శిక్షణ కార్యక్రమం ను వైస్ ప్రిన్సిపాల్ అకుల రమేష్ పరిశీలించారు. శిక్షణ పది రోజుల పాటు సాగుతుందని కో ఆర్డినేటర్ సంధ్య తెలిపారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

-ఎల్లారెడ్డిపేటలో విషాదం



**చురకలు ప్రతినిధి ఏల్లారెడ్డిపేట సెప్టెంబర్ 22 :** గత 13 సంవత్సరాలుగా మృత్యువుతో పోరాడుతూ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందిన విషాదకర ఘటన ఇది, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన జోగుల నాంపల్లి (41) మొదటగాజాండీస్ మొదలై చికిత్స తీసుకుంటుండగారెండుకిడ్నీలు పాడయ్యాయి. దీంతో అప్పటినుండి ఆయన వివిధ హాస్పిటల్లో చికిత్స చేయించిన నయంకాలేదు దినికి తోడు షుగర్ వ్యాధి సోకడంతో వారి తల్లిదండ్రులు అప్పులుచేసి లక్షల రూపాయలు ఖర్చు చేశారు కొడుకు బ్రతుకుతాడని. నాంపల్లి ఫ్రెండ్స్ అందరు కలిసి పలుమార్లు ఆర్థిక సహాయాన్ని అందించి తన చికిత్స కోసం సాయపడ్డారు. ఇప్పటివరకు సుమారు పది లక్షల వరకు ఖర్చులు చేశారు. గత 15 రోజులుగా స్థానిక హాస్పిటల్ లో చేరి చికిత్స పొందుతుండు. మెదడులో రక్తం గడ్డ కట్టడంతో చికిత్సకు తన బాడీ సహకరించకపోవడంతో సోమవారం మృతి చెందాడు. వివిధ పార్టీల నాయకలు మిత్రులు ఆయన పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించారు.

## అమ్మవారి ఆశీస్సులతో ఘనంగా అన్నప్రసాద వితరణ సేవ



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ సెప్టెంబర్ 22 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో శ్రీదుర్గా యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాపన చేసిన అమ్మవారి మండపం వద్ద భక్తి భావంతో దాతలు ఐతం కుమార్, కురుమల్ల కుమార్, వేముల శ్రీనివాస్, బుస అజయ్, వరాల హరీష్, రెండ్ల కుమారస్వామి ల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ పెద్దలు, భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మహాప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీదుర్గా యూత్ సభ్యులు మాట్లాడుతూ అన్నదానం అనేది అత్యున్నతమైన సేవా కార్యక్రమం. ప్రతి ఒక్కరికీ ఆహారం అందించడం ద్వారా అమ్మవారి ఆశీర్వాదం లభిస్తుంది. ఇటువంటి సేవా కార్యక్రమాలు యూత్ ద్వారా భవిష్యత్తులో కూడా కొనసాగిస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో గ్రామ ప్రజలు, భక్తులు, సేవకులు విశేష సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్, డైరెక్టర్ , మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, సుభాష్ మరియు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేదలకు నిత్యావసరాల అందజేత




**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 22 :** లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి జిల్లా గవర్నర్ సింహరాజు కొదండ రాములు చొరవతో ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన ధర్మపురి పట్టణంలోని 40 నిరుపేద కుటుంబాలకు సోమవారం ఒక్కొక్కరికి రూ.6వేల విలువగల నిత్యావసరాల కిట్టును ఎస్ హెచ్ గార్డెన్లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా. ఉదారి చంద్రమోహన్ గౌడ్, మోర భద్రశేం, గుంటక చంద్రప్రకాష్, వాసుదేవ రెడ్డి, వెంకట్, రాజేందర్, రమేష్, సరళ, శ్రీనివాస్, పిన్న శ్రీనివాస్, రవీందర్, సరోజ రావు, శ్రీనివాస్, శ్రీలక్ష్మి నర్సింహస్వామి దేవస్థాన చైర్మన్ జక్కు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటం చేసేది పాత్రికేయులు మాత్రమే

**-పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 22 :** ప్రజా సమస్యలపై పోరాటం చేసేది పాత్రికేయులు మాత్రమే అని పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులు గా ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టులు చూపుతున్న చొరవ వెలకట్టలేనిదని అన్నారు బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం పట్టణ నాయకులతో కలిసి ప్రెస్ క్లబ్ లో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేకరాష్ట్ర ఉద్యమంలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంపై అక్షరూపంలో యుద్ధంచేసి ఉద్యమానికి చేయూతనందించారని గుర్తు చేశారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను వార్తల రూపంలో తెలియజేయడానికి, అనుక్షణం వార్త సేకరణ కోసం పరితపించే నిత్యాన్వేషులు పాత్రికేయులని తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ (సాక్షి), ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపాల్ (టివి5), ఉపాధ్యక్షులు తీర్రి తిరుపతి గౌడ్ (రాజ్ న్యూస్ ) కోశాధికారి ఆరెల్లి మల్లేష్ (వార్తా), సహాయ కార్యదర్శులు కత్తెర్ల తిరుపతి యాదవ్ (టిన్యూస్) కార్యవర్గ సభ్యులు తీర్రి సుధాకర్ గౌడ్ (సిటీ ఛానల్ BRK న్యూస్ ) షాబీర్ పాషా (మనం )మాచర్ల వంశీ క్రిష్ణ (ఐన్యూస్) సాబీర్ పాషా మనం న్యూస్ ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు పల్లె సదానందం,జంగ చక్రధర్ రెడ్డి, రామ్ సింగ్,పర్శ సమ్మయ్య,శివం గారి సతీష్ ,బెజ్జంకి దిలీప్ వెళ్ళంపెల్లి శ్రీనివాస్,మౌంటం నర్సింగం, కాసానగొట్టి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## "ప్రజావాణి"కి 318 దరఖాస్తులు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 22 :** "ప్రజావాణి"లో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్,మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 318 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

# మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగాలి

**-మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 22 :** తెలంగాణలో మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి గ్రామ స్థాయి నుండి మున్నూరు కాపులను సంఘటితం చేసి ఏకతాటిపై నడిపించేందుకు కృషి చేయాలని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం కరీంనగర్‌లోని వారి క్యాంపు కార్యాల యంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గంగుల కమలాకర్ సభ్యత్వం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు గంగుల కమలకర్ మాట్లాడుతూ..తెలంగాణలో మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి రాజకీయాలకతీతంగా సదస్సులు సమావేశాలు నిర్వహించి మున్నూరు కాపులను చైతన్య పరచాలని అన్నారు. మారుమూల గ్రామంలో కూడా మున్నూరు కాపు సంఘాలను ఏర్పాటు చేసి మున్నూరు కాపు కులాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుక వెళ్లే దిశగా ముందుకు సాగలన్నారు. మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ మాట్లాడుతూ...మున్నూరు కాపుల అందరిని సంఘటిత పరిచి ఒక తాటిపైకి తీసుకువెళ్లేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మున్నూరు కాపులందరు సభ్యత్వ నమోదును వినియోగించు కోవాలని కోరారు. రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా మున్నూరు కాపు సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే గంగుల తో పాటు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకం అమర్ బాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొల్లం లింగమూర్తి, కార్యదర్శి పూదరి తిరుపతి, సంయుక్త కార్యదర్శి వాసాల హరీష్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, నాయకులు మిడిదొడ్డి నవీన్ మరియు మున్నూరుకాపు కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ కుటుంబాలకు ఆర్థిక భరోసా దరఖాస్తులు సమర్పించాలి

**-జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జె.రంగా రెడ్డి**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి) సెప్టెంబర్ 22 :** అక్టోబర్ 6 లోపు మైనార్టీ కుటుంబాలకు ఆర్థిక భరోసా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జె.రంగా రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేద మైనారిటీ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం కొరకు ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన, రేవంతన్న కా సహారా అనే పథకాలను ప్రభుత్వం ప్రారంభించింది. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకం కింద పేద మైనారిటీ (ముస్లిం,సిక్,బుద్ధిష్టు,జైన్స్,పార్సి)లకు 50వేల రూపాయలు, రేవంతన్న కా సహారా యోజన పథకం కింద ఫకీర్ , దూదెకులు, పేద ముస్లిం అభివృద్ధికై మోపెడ్ లు, బైకులు, ఈ-బైక్ లో కొరకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించనున్నారని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని అర్హులైన మైనారిటీ అభ్యర్థులు https://tgobmms.cgg.gov.in ద్వారా అక్టోబర్ 6 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారుడి ఆధార్ కార్డు, రేషన్ కార్డు చిరునామా రుజువుగా తప్పనిసరిగా జత పరచాలని అన్నారు. దరఖాస్తుదారుడి వయో పరిమితి 21నుంచి 55సంవత్సరాల మధ్య ఉండాలని,ఒక సంవత్సరంలో ఒకరికి మాత్రమే ఆర్థిక సహాయం ఇవ్వబడుతుందని, గత 5 సంవత్సరాల నుంచి టి.జి.ఎం.ఎఫ్.సి నుంచి ఆర్థిక సహాయం తీసుకున్నవారు అర్హులు కాదని అన్నారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకం కింద దరఖాస్తు చేసుకునే మహిళ అభ్యర్థులు తప్పనిసరిగా 5వ తరగతి ఉత్తీర్ణత ఆ పై చదివి ఉన్నవారు అర్హులని, జిల్లాలోని అర్హులైన మైనారిటీ అభ్యర్థులు గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి పేర్కొన్నారు.

# ప్రజావాణిలో మూడు దరఖాస్తులు



**ప్రజావాణిలో దరఖాస్తు ఇస్తున్న బాధితుడు**

**చురకలు విలేఖరి చిగురుమామిడి సెప్టెంబర్ 22 :** చిగురుమామిడి మండలం, రెవెన్యూ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిం చబడునని తాసిల్దార్ రమేష్ తెలిపారు. వివిధ శాఖల అధికారులు ప్రజావాణికి హాజరై ప్రజల సమస్యలకు సంబంధిం చిన దరఖాస్తులు స్వీకరిస్తారని ఆయన అన్నారు. గత పది సంవత్సరాలుగా చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రజావాణి లేకపోవడంతో కరీంనగర్ కలెక్టర్ ఆఫీస్ లో నిర్వహించే ప్రజావాణికి చిగురుమామిడి మండల ప్రజలు వివిధ సమస్యల మీద దరఖాస్తు ఫారాలు ఇచ్చేవారేమని,కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడడంతో చిగురుమామిడి మండల కేంద్రంలో అధికారులు ప్రజావాణి నిర్వహించడంతో , సంతోషం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు, తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి లో, ఉదయం 10 గంటల 30 నిమిషాల నుండి , మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రజల వద్ద నుండి దరఖాస్తు ఫారాలు తీసుకొనబడునని తాసిల్దార్ తెలియజేశారు. గత పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తమ ఇల్లు కూలిపోయినదని, ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవడానికి వచ్చినానని కలువల మొగిలి తెలియజేశారు. చిగురు మామిడి మండలంలో ఉన్న, 17 గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఈరోజు మూడు దరఖాస్తులు వచ్చినాయని, తాసిల్దార్ తెలియజేశారు.

## సిపిఐ జాతీయ మహాసభలో

# పాల్గొన్న కరీంనగర్ జిల్లా ప్రతినిధులు





**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 22 :** భారత కమ్యూనిస్టు పార్టీ.సిపిఐ జాతీయ 25వ మహాసభలు 21 నుండి 25 వరకు పంజాబ్ రాష్ట్రం చండీఘర్ లోని కిసాన్ భవన్ లో (సురవరం సుధాకర్ రెడ్డి నగర్) లో జరుగుతున్నాయని ఆ మహాసభలకు తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా నుండి సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,అందె స్వామితో పాటుగా రాష్ట్ర కేంద్రం నుండి ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి లు హాజరైనట్టు పంజాల శ్రీనివాస్ తెలిపారు. మహాసభల ప్రారంభం రోజు భారీ బహిరంగ సభ జరిగిందని, సోమ వారం మహాసభ ప్రారంభ సూచికగా ఏర్పాటు చేసిన జాతీయ జెండాను సర్దార్ భగత్ సింగ్ మేనల్లుడు జగన్ మోహన్ సింగ్ ఆవిష్కరించారు. పార్టీ పతాకంను సీపీఐ పంజాబ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి భూపిందర్ సాంబేర్ ఎగుర వేశారు. ప్రతినిధుల మహాసభ ప్రారంభమయిందని మరోమూడు రోజులపాటు ప్రతినిధుల సభ జరుగు తుందని అందులో దేశవ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా పార్టీ నిర్వహించిన కార్యక్రమాలపై కార్యదర్శి నివేదిక ప్రవేశ పెడతారని,పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్మిక,కర్షక, ప్రజా సమస్యలపై నిర్వహించిన ఉద్యమాలపై,వాటి ఫలితాలపై చర్చలు జరుగుతాయని శ్రీనివాస్ తెలిపారు. పార్టీ లో అత్యున్నతమైన జాతీయ మహాసభలో ప్రతినిధిగా మొట్టమొదటి సారి పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని,మహాసభల స్ఫూర్తితో జిల్లాలో పార్టీని,ప్రజాసంఘాలను బలోపేతం చేయడం కోసం పనిచేస్తానని శ్రీనివాస్ తెలిపారు.

# ప్రతిభకు పట్టం కట్టిన అల్ఫోర్స్ అటెంప్ట్ 2025 (ప్రతిభ పరీక్ష)

చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 22 : విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించాలని మరియు ప్రతిభగల వారిని ప్రోత్సహించడం చాలా అవసరమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ టైనీటాట్స్‌లో అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి "అటెంప్ట్" పరీక్ష ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యా రంగంలో అనేక సంచలనాత్మక ఫలితాలను సాధించడమే కాకుండా ఎంతో మంది విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించడం



తోపాటు వారిని ఉన్నత స్థానాల్లో స్థిరపడేటట్టు అల్ఫోర్స్ కృషి చాలా ప్రశంసనీయమని చెప్పడంలో ఎటువంటి సందేహంలేదని వారు చెప్పారు. విద్యార్థులకు న్యాణ్యమైన విద్యను అందించడం లక్ష్యంగా భారతదేశంలో అత్యుత్తమ అధ్యాపకులచే రెండు సంవత్సరాల పాటు ఐఐటి మరియు నీట్‌లో అత్యుత్తమ శిక్షణ పొందడానికై ప్రోత్సాహకాలను అందించడానికి ఈ పరీక్షను తెలంగాణ రాష్ట్రంలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నేడు చాలా వేడుకగా నిర్వహించడం హర్షించదగ్గ విషయమని వారు చెప్పారు.రెండు రోజుల్లో ఈ ఫలితాలను ప్రకటించడం జరుగుతుందని మరియు అత్యుత్తమ మరియు విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాల తో పాటు విద్యాసంస్థల్లో విద్యను అభ్యసించడానికి అవకాశం కల్పిస్తామని వారు చెప్పారు.నేను నిర్వహించిన పరీక్షలో 634 విద్యార్థులు మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్ష SSC మరియు CBSE 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించడం జరిగిందని వారు చెప్పారు. అల్ఫోర్స్ పట్ల విశ్వాసం కలిగి వారి పిల్లలని ఈ పరీక్షకు హాజరయ్యే విధంగా ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియ జేశారు. ప్రారంభానికి ముందు వారు విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి పరీక్ష సంబంధించినటువంటి మార్గదర్శకాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, వివిధ పాఠశాలల యజమాన్యాలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా నిలుస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

**-అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్ బాబు భరోసా**

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 22 : తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాష్ట్ర రాజకీయంలో, ప్రజాసేవలో తనదైన శైలిలో దూసుకెళ్తున్నారు. ఆపదలో



ఉన్నవారికి అండగా నిలుస్తూ నిత్యం ప్రజా సేవలో ఉంటున్నారు. సోమవారం మంథని పట్టణానికి చెందిన ఆది బుచ్చమ్మ అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించిన నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం బాధితురాలికి రూ. 2 లక్షల 50 వేల ఎల్ఓసిని మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద వేళ అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# సింగరేణికి రూ.6394 కోట్ల నికర లాభం

**-34 శాతం చెల్లింపుకు ప్రభుత్వ నిర్ణయం**
**-ఒక్కో కార్మికుడికి రూ. 1,95,610 రానుంది**
**-41 వేల మంది కార్మికులకు అందనున్న బోనస్**



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 22 : లాభాల బాటతో సింగరేణి కార్మికుల్లో ఆనందం వెల్లివిధి స్తోంది.సోమవారం ప్రభుత్వం లాభాల వాట ప్రకటించడంతో కార్మికుల్లో కుటుంబాల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2024 -25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సింగరేణి బొగ్గు పరిశ్రమ లాబాల్లో వాటా ప్రకటనపై బొగ్గు గని కార్మికుల్లో కొంత సంతోషం... మరి కొంత అసహనం వ్యక్తం అవుతుంది. ఐదారు నెలల ఆలస్యం తర్వాత లాభాలను, లాభాల్లో వాటను ఎట్టకేలకు సోమవారం తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది.గత ఆర్థిక సంవత్సరంలో లాభాల్లో వాటాను 33 శాతంగా చెల్లించగా... ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 35 శాతం లాభాల్లో వాటాను చెల్లించాలని కార్మిక సంఘాలు ప్రధానంగా డిమాండ్ చేసి... ఆందోళనలు, నిరసనలు చేసినా చిట చివరకు 1శాతాన్ని పెంచుతూ వాటా చెల్లింపులకు నిర్ణయం జరగడంతో బొగ్గు గని కార్మికుల్లో అసంతృప్తి వ్యక్తం అవుతుంది.సింగరేణి బొగ్గు పరిశ్రమలో ప్రస్తుతం 69.1 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేపట్టగా...ఈ ఆర్థిక సంవత్సరంలో బొగ్గు పరిశ్రమ 6,394 కోట్ల రూపాయల నికర లాభాన్ని అర్జించింది. దీనిలో బొగ్గు పరిశ్రమ విస్తరణ కోసం 4,034 కోట్ల రూపాయలను కేటాయించారు. మిగిలిన 2,366 కోట్ల రూపాయలను లాభాల్లో వాటా కింద రూ.810కోట్లను34 శాతంగా చెల్లింపులకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయిస్తూ ప్రకటన చేసింది. సింగరేణి బొగ్గు పరిశ్రమలో పనిచేసే 41 వేల మంది పర్మనెంట్ కార్మికులకు 34% లాభాల్లో వాటా పంపిణీ జరగనుంది. ఇందుకుగాను సంస్థలు పనిచేసే ఒక్కో కార్మికునికి సగటున 1,95,610 రూపాయలు రానున్నాయి. అదేవిధంగా సింగరేణి సంస్థల పని చేసే 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు సైతం లాభాల్లో వాటా కింద ఒక్కొక్క కాంట్రాక్టు కార్మికునికి 5500 రూపాయలను పంపిణీ చేసేందుకు నిర్ణయించుకున్నారు. సింగరేణిలో మొట్టమొదటిగా 1998 సంవత్సరం నుండి లాభాల్లో వాటాను చెల్లిస్తున్నారు. మొదటగా 10% చెల్లించగా ప్రస్తుతం ఆ లాభాల్లో వాటా 34 శాతానికి చేరింది.ఇదిలా ఉండగా ప్రకటించిన 34% లాభాల్లో వాటాకు సంబంధించి 1,95,610 రూపాయలు ప్రతి కార్మికునికి వర్తించదు. భూగర్భ గనుల్లో పనిచేసే కార్మికుని మాస్టర్ల విధి విధానం, అదేవిధంగా ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులు, సర్ఫేస్ విభాగాలు, వివిధ డిపార్ట్మెంట్లో పని చేసే కార్మికుల మాస్టర్ల ప్రతిపాదికను పరిగణలోకి తీసుకొని చెల్లింపులు ఉంటాయి. అయితే అందరికీ 34 శాతంగానే చెల్లింపులు జరుగుతాయి. అయితే కార్మికులకు చెల్లించాల్సిన లాభాల్లో వాటాకు సంబంధించి గని కార్మికుల మాస్టర్ల ప్రతిపాదికను పరిగణలోకి తీసుకుంటారు. ముందుగా ఇందుకు సంబంధించి పూర్తిస్థాయిలో ఒక సర్కులర్ జారీ చేసిన తర్వాత ఏ కార్మికునికి ఎంత మేరకు డబ్బులు వస్తాయనేది తెలుస్తోంది. ప్రస్తుతం లాభాల్లో వాటాకు సంబంధించి ప్రకటన మాత్రమే జరగగా...ఈ నెల చివరి వరకు ఎప్పుడైనా కార్మికుని ఖాతాలో లాబాల్లో వాటా బోనస్ జమ అయ్యే అవకాశం కనిపిస్తుంది.




## భూసేకరణ ప్రక్రియను

# నెలాఖరు లోపు పూర్తి చేయాలి




**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

చురకలు ప్రతినిధి కరీంనగర్, సెప్టెంబర్ 22 : జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన స్థల సేకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం డా.బిఆర్. అంబేడ్కర్ సచివాలయం నుండి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారు.దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి కావాలని సీ.ఎం స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు.టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు.భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని, ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం జరగకూడదని అన్నారు.జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, డీఎఫ్ఓ బాలామణి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.



## హెల్పింగ్ హాండ్స్ సతీష్‌ను

# అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 22 : కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు సతీష్‌ను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అభినందించారు.సోమవారం హైదరాబాదులోని రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్లో గ్లోబల్ ఫౌండేషన్ వసుంధర విజ్ఞాన వికాస మండలి వారు మదర్‌తెరిసా సేవామూర్తి అవార్డును నాలుగోని సతీష్ కు రామగుండం మాజీఎమ్మెల్యే కోరుగంటిచందర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అనంతరం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును సతీష్ కలువగా ఆయనను అభినందించారు. మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలను చేపట్టాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో వసుంధర వికాస విజ్ఞానమండలి అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్, కటుకూరి శంకర్, యువజన కాంగ్రెస్ నాయకుడు నడిపెల్లి సూరజ్ రావు, అని ఇంటి పేరు ఏంటిది గీసా గోని చొక్కా శ్రీనివాస్ మరియు సీనియర్ జర్నలిస్టు జబ్బర్ ఖాన్ బండి చిరంజీవి ఉన్నారు.